నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12

- బీజేపీ, కాంగ్రెస్ ఢిల్లీ పార్టీలు
- వాళ్లకు ఓటేసి మోసపోవద్దు
- కారు గుర్తుకు ఓటేస్తే బాగుపడతాం.. కాంగ్రెస్‌కు వేస్తే బాధ పడతాం
- ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- బోధన్, నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ నియోజకవర్గాల్లో ప్రచారం
- షకీల్, బిగాల, జీవన్‌రెడ్డిలను గెలిపించాలని పిలుపు

# కాంగ్రెస్ వస్తే గోస..

## బీఆర్‌ఎస్‌తోనే భరోసా



ప్రచారంలో హరీశ్‌రావు, జీవన్‌రెడ్డి, బిగాల



బోధన్‌లో మాట్లాడుతున్న హరీశ్‌రావు, పక్కన షకీల్

**ఓటు అంటే** మూడొద్దుల పండుగ కాదు.. ఐదేండ్ల మన భవిష్యత్తు. ప్రలోభాలకు లొంగి, మభ్యపెట్టే హామీలను నమ్మితే మోసపోతాం. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ గోసపడుతాం.. అదే బీఆర్‌ఎస్‌కు వేస్తే బాగు పడతామని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం బోధన్, నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం చేశారు. ఎమ్మెల్యేలు షకీల్, బిగాల గణేశ్‌గుప్తా, జీవన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఢిల్లీ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ చెప్పే మాటలు నమ్మొద్దని సూచించారు. కాంగ్రెస్ మనల్ని ఎంత గోస పెట్టింది.. ఇప్పుడున్న బీజేపీ ఒక్క మంచి పని అన్న చేసిందా.. గరీబోళ్లను పట్టించుకుందా? అని ప్రశ్నించారు. ఓటు మన తలరాతని, భవిష్యత్తును నిర్ణయించేది. ఏ పార్టీ వాళ్లు చెప్పేది నిజం? ఎవరికి ఓటు వేస్తే మన భవిష్యత్తు బాగుంటుందో గుండెమీద చేయి వేసి ఆలోచించుకున్నాకే ఓటు వేయండి. మీరు కష్టాల్లో ఉన్నప్పుడు మీతో ఎవరున్నారు? మీరు దుఃఖంలో ఉన్నప్పుడు ఎవరున్నారు ? ఒక్కసారి ఆలోచించండి. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మనం బాధ పడుతాం. కేసీఆర్‌ను గెలిపిస్తే బాగుపడుతామన్నారు.

– బోధన్/నిజామాబాద్ అర్బన్/మాక్లూర్/నందిపేట్, నవంబర్ 18



-మధ్యపేజీల్లో..

నిజామాబాద్ రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

# ధరణి తీసేస్తే మళ్లీ ఆగమే..

-11లో..



- కాంగ్రెసోళ్లకు ఏం తెలుసు రైతుల కష్టాలు
- రైతులను బానిసలు చేయాలని చూస్తుండ్రు
- పాత పద్ధతి వస్తే మళ్లీ తిప్పలు తప్పవు
- కాంగ్రెస్ తీరుపై అన్నదాతల ఆగ్రహం

**కాంగ్రెసోళ్లకు** రైతుల కష్టాలు ఏం తెలుసు.. ధరణి ఎత్తేస్తామని అడ్డగోలుగా మాట్లాడుతున్నారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాత పద్ధతిని ప్రవేశపెడతామని ప్రకటించడంపై రైతులు తీవ్ర స్థాయిలో స్పందిస్తున్నారు. ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామంటున్న కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నారు.

– ధర్పల్లి/కోటగిరి, నవంబర్ 18

# దరిద్రానికి నేస్తం హస్తం



రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

- ధరణితోనే బాగుపడ్డ రైతుల బతుకులు
- పోర్టల్ ఎత్తేస్తే మళ్లీ ఆగమవుడే
- కాంగ్రెస్‌కు చాన్సిస్తే దళారీ రాజ్యమే..
- భిక్కనూర్, బీబీపేట రోడ్ షోలో కేటీఆర్

- మధ్య పేజీల్లో..